క్లుప్తంగా

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

ప్రవచనకర్త చాగంటి



కార్యక్రమంలో మాట్లాడుతున్న చాగంటి కోటేశ్వరరావు

బోట్‌క్లబ్‌: విద్యార్థులు ఎటువంటి ఆకర్షణలకు లోనుకాకుండా ఏకాగ్రతతో చదవాలని ప్రముఖ ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు సూచించారు. స్థానిక కుళాయిచెరువు ప్రాంగణంలో శనివారం యునైటెడ్‌ ప్రైవేట్‌ ఎడ్యుకేషన్‌ ఇనిస్టిట్యూషన్స్‌ ఫెడరేషన్‌ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తల్లితండ్రుల పట్ల గౌరవ భావంతో మెలుగుతూ వారి కర్తవ్యాన్ని వారు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు చదువులో రాణించాలనే పట్టుదల అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలో ఉన్న పలు పాఠశాలలకు చెందిన 1400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్‌ చైర్మన్‌ దాసరి శ్రీనివాస్‌, జనరల్‌ సెక్రటరీ యర్రంశెట్టి సురేష్‌, సెక్రటరీ సుజ్ఞాన్‌ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్యాధికారి బదిలీ



డాక్టర్‌ శ్రీనివాస్‌నాయక్‌

కరప: స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్‌.శ్రీనివాస్‌నాయక్‌ బదిలీ అయ్యారు. కరప పీహెచ్‌సీలో ఎంఎల్‌హెచ్‌పీ(మెడికల్‌ హెల్త్‌ ప్రొవైడర్‌)గా పనిచేస్తున్న ఉద్యోగిని తనను వేధిస్తున్నారని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు ఫిర్యాదుచేశారు. మంత్రి ఆదేశాలతో కలెక్టర్‌ షణ్మోహన్‌ డీఐఓ, డీపీఎంఓలను విచారణాధికారులుగా నియమించి, చర్యలు చేపట్టారు. తమ విచారణలో ఉద్యోగినిపై వేధింపులకు పాల్పడినట్టు ప్రాథమికంగా గుర్తించి నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. కలెక్టర్‌ ఆదేశాలతో డీఎంహెచ్‌ఓ నరసింహనాయక్‌ వేళంగి పీహెచ్‌సీకి శ్రీనివాస్‌నాయక్‌ను బదిలీ చేసినట్టు ఆ శాఖాధికారులు తెలిపారు. ఈమేరకు వేళంగి పీహెచ్‌సీలో శుక్రవారం సాయంత్రం డాక్టర్‌ శ్రీనివాస్‌నాయక్‌ జాయినింగ్‌ రిపోర్టు ఇచ్చి, శనివారం నుంచి విధులకు హాజరయ్యారు.

బీజేపీని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మండల బీజేపీ అధ్యక్షురాలు పద్మావతి

కరప: బీజేపీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆపార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఎనిమిరెడ్డి మాలకొండయ్య అన్నారు. పార్టీ మండల సంస్థాగత ఎన్నికలలో భాగంగా శనివారం పెనుగుదురులో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన ఎన్నికల పరిశీలకుడుగా పాల్గొని మండల ఎన్నికల అధికారి అనపర్తి వెంకటేష్‌తో కలసి 23 గ్రామాలకు సంబంధించి బూత్‌కమిటీల అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎంపికచేశారు. గొర్రిపూడికి చెందిన ఎర్రంసీడి పద్మావతిని మండల పార్టీ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎంపికచేశారు.

సర్వేపై 31లోగా అభ్యంతరాలు తెలపండి

కాకినాడ రూరల్‌: షెడ్యూల్‌ కులాల సర్వే నివేదికను అన్ని గ్రామ సచివాలయాల్లో ఉంచామని, సామాజిక ఆడిట్‌, అభ్యంతరాలను ఈనెల 31 లోగా తెలియజేయాలని తహసీల్దార్‌ కుమారి కోరారు. అభ్యంతరాలను సచివాలయాలలో వీఆర్వోలు స్వీకరిస్తారన్నారు. సవరణల అనంతరం జనవరి 10న తుది జాబితా ప్రచురిస్తామన్నారు.

నరసింహునిగా సీతారామస్వామి



బోట్‌క్లబ్‌: రజత దశావతార అలంకార ఉత్సవాలు, ధనుర్మాస వ్రత మహోత్సవాల సందర్భంగా శనివారం స్థానిక మెయిన్‌రోడ్డులో ఉన్న సీతారామస్వామి నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భారతం వాసుదేవరావు దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

క్రియ.. కిర్రాక్‌..



విద్యార్థులు, తల్లిదండ్రులతో సందడిగా ఉన్న వర్సిటీ అవరణ



చెవి పనితీరును వివరిస్తున్న విద్యార్థి

- అట్టహాసంగా పిల్లల పండగ
- ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు
- నేడూ కొనసాగనున్న పోటీలు

బాలాజీచెరువు :క్రియ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏటా నవంబర్‌ లేదా డిసెంబర్‌లో రెండు రోజుల పాటు నిర్వహించే పిల్లల పండుగ శనివారంనే జేఎన్‌టీయూకేలో అట్టహాసంగా ప్రారంభమైంది. నెల రోజుల ముందుగానే రిజిస్ట్రేషన్‌ చేసుకున్న విద్యార్థులు తమ కళాశాల యాజమాన్యం, తల్లిదండ్రులతో వర్సిటీకి చేరుకుని తాము ఎంచుకున్న పోటీలో పాల్గొన్నారు. వారి సైన్స్‌ ప్రాజెక్టులను ముందుగానే సిద్ధం చేసుకుని ప్రదర్శించిన కోలాటం, నృత్యం, లఘు నాటికల వంటి ప్రదర్శనకు నిర్వాహకులు మేకప్‌ సౌకర్యం కల్పించడంతో తాము ఎంచుకున్న అంశానికి సంబంధించి వేషధారణల్లో మురిపించారు. వర్సిటీ మైదానమంతా చిన్నారులతో పాటు వారి తల్లిదండ్రులు, ప్రేక్షకులతో హడావుడితో కళకళలాడింది. తాము ప్రదర్శించిన నృత్యాలను తమ సెల్‌ఫోన్‌లో చిత్రీకరించడంతో తల్లిదండ్రులు బిజీబిజీగా గడిపారు. సెల్ఫీలు, వీడియోలతో తమ స్కిట్‌ ప్రదర్శనను చుసుకుంటూ మురిసిపోయారు. పిల్లలకు సంక్రాంతి నెలరోజులు ముందుగానే వచ్చినట్లుగా ఆనందంగా గడిపారు. దాదాపు 4 వేల మందికి పైగా కార్యక్రమానికి రాగా వారందరికీ భోజన వసతి కల్పించారు.



గ్రూప్‌ ఫొటో దిగుతున్న విద్యార్థులు

నేటి తరానికి ఇలాంటివి అవసరం



నేటి తరం విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరం. వందలాది మంది ప్రభుత్వ, ప్రైవేట్‌ పాఠశాలల విద్యార్థులకు పిల్లల పండుగ పేరుతో 29 అంశాలపై పోటీలు నిర్వహించి తమ అభిరుచికి తగ్గ వాటిలో పాలు పంచుకునేలా చేయడం వారికి మంచి ప్రోత్సాహాన్ని ఇస్తుంది. సీనియర్స్‌ విభాగంలో నాటకానికు జడ్జిగా వ్యవహరించాను.

– ఎం.నాగభూషణం, గుంటూరు

కథా రచన పోటీల్లో పాల్గొన్నా



కథా రచన పోటీల్లో పాల్గొన్నాను. వివిధ జిల్లాల నుంచి పోటీలకు విద్యార్థులు వచ్చారు. ముఖ్యంగా క్రియ సంస్థ చాలా సమన్వయంతో పోటీలు నిర్వహించారు. ఏ అసౌకర్యం కలగకుండా ప్రతి విభాగానికి బృందాలను ఏర్పాటు చేశారు. భోజన వసతితో సదుపాయాలు సక్రమంగా ఏర్పాటు చేశారు.

– ఎంవీవీ దుర్గాగణేష్‌, ఆక్స్‌ఫర్డ్‌ స్కూల్‌, కాకినాడ

చాలా ఆనందంగా ఉంది



రకరకాల వేషధారణలో తమ అభిరుచిని బట్టి ప్రదర్శనకు వందలాది మంది విద్యార్థులు రావడం చాలా ఆనందంగా ఉంది. ఇటువంటి పోటీల్లో పాల్గొనడం వల్ల కొత్త ఆలోచనలు, నైపుణ్యాలను అంచనా వేసుకోవచ్చు. రావణుని వేషధారణ పోటీల్లో పాల్గొని అందరినీ అలరించడం సంతోషంగా ఉంది.

– వై.సౌజన్య, వీవీఎస్‌ స్కూల్‌, కొత్తపల్లి

ట్రాఫిక్‌ సిగ్నల్స్‌పై అవగాహన



నాలుగు రోడ్ల జంక్షన్‌లో నిటారుగా ఉన్న నన్ను గమనించడం లేదంటూ ట్రాఫిక్‌ సిగ్నల్‌ అకారంలో ప్రదర్శించారు. నన్ను గమనించడం ద్వారా ప్రమాదాల నివారణతో పాటు సురక్షితమైన ప్రయాణం చేయవచ్చనే ఉద్దేశంతో ఈ అంశాన్ని తీసుకున్నాను.

– ఎం.ప్రణవ్‌ అక్షయ్‌, రాపాక ఎంపీయూపీ స్కూల్‌

విజేతలు వీరే..

మ్యాప్‌ సీనియర్స్‌ విభాగంలో 155 మంది పాల్గొనగా ప్రథమస్థానం వి.సూర్యకీర్తి (8వ తరగతి), విద్యాంజలి స్కూల్‌, ద్వితీయ బహుమతి ఎం.సాత్విక (9వ తరగతి) విద్యాంజలి స్కూల్‌ కాకినాడ, తృతీయ బహుమతి వి.శ్రీహరి సంజయ్‌ 8వ తరగతి, శ్రీప్రకాష్‌ రాజమహేంద్రవరం, కన్సోలేషన్‌ బహుమతులు వి.చంద్రమాణిక్యం (పదో తరగతి) జెడ్పీహెచ్‌ఎస్‌, చేబ్రోలు, కె.శ్రీప్రహర్షిణి (10వ తరగతి) ఆక్స్‌ఫర్డ్‌ హైస్కూల్‌ అశోక్‌నగర్‌.

మ్యాప్‌ జూనియర్‌ విభాగంలో 150 మంది పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా ఎస్‌.హిమత్‌రాజ్‌ (7వ తరగతి) జెడ్పీహెచ్‌ఎస్‌, సర్పవరం, కె.శ్రీవత్స (6వ తరగతి) విద్యాంజలి స్కూల్‌, యు.సాయితపస్వి (8వ తరగతి) విద్యాంజలి స్కూల్‌, కన్సొలేషన్స్‌ ఎ.నిఖిల్‌ సత్య సుప్రతీక్‌ (6వ తరగతి) ఆద్య స్కూల్‌ ఆర్‌బి కొత్తూరు, పెద్దాపురం. బి.లోకేష్‌ లొల్ల స్కూల్‌, కొత్తపేట, తుని.

డిబేట్‌ విభాగంలో 39 మంది పాల్గొనగా పి.చరణ్‌, పి.సుహాస్‌, ఎ.సాయి తేజేశ్వరి విద్యాంజలి, కాకినాడ, గంగుమళ్ల దేవిక, వానపల్లి కార్తీక, కర్రి పవన్‌సాయిత్రినాథ్‌, శారదా విద్యాలయం, తిమ్మాపురం, కాకినాడ, ఎస్‌కె ఫాతిమన్‌ జహోరిహ, వి.ప్రియాంక, ఎస్‌.సువర్ణదీపిక ఎంపీఎల్‌హెచ్‌ఎస్‌, చర్చిస్క్వేర్‌సెంటర్‌ జగన్నాథపురం వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు కై వసం చేసుకున్నారు. కన్సొలేషన్‌ బహుమతులు జి.అస్మిత, వి.హనుమాన్‌, కె.సిద్ధార్థ యోగానంద్‌ స్కూల్‌, తిలక్‌ స్ట్రీట్‌, కాకినాడ, ఎస్‌.నాగరమ్మ, ఆర్‌.వెంకట అర్జున్‌, బి.శ్రీనివాసు జెడ్పీహెచ్‌ఎస్‌ సోమేశ్వరం.

కోలాటం సీనియర్స్‌ విభాగంలో 20 మంది పాల్గొనగా ప్రథమస్థానం ఎంపీఎల్‌హెచ్‌ఎస్‌ సాలిపేట, కాకినాడ, ద్వితీయ స్థానం జెడ్పీహెచ్‌ఎస్‌ కోనపాపపేట, పొన్నాడ. తృతీయ స్థానం బీసీటీ రెసిడెన్షియల్‌ హైస్కూల్‌, హరిపురం, విశాఖపట్నం. కన్సొలేషన్స్‌ జెడ్పీహెచ్‌ఎస్‌ డి.పోలవరం, జెడ్పీహెచ్‌ఎస్‌ రాజవొమ్మంగి.

సాంగ్స్‌ జూనియర్‌ విభాగంలో ప్రథమస్థానం విజ్ఞాన్‌ విహార్‌ హైస్కూల్‌, నుట్టక్కి, మంగళగిరి, ద్వితీయస్థానం లయోలా ఇంగ్లీష్‌ మీడియం స్కూల్‌, ఎస్‌.అన్నవరం, తూర్పుగోదావరి, తృతీయస్థానం రెడ్‌క్రాస్‌ గ్రీన్‌ఫీల్డ్‌ స్కూల్‌, తిమ్మాపురం, కాకినాడ రూరల్‌, కన్సొలేషన్స్‌ శ్రీ సరస్వతి విద్యా విహార్‌ గుడిలోవ విశాఖపట్నం, ఏపీఎస్‌ డబ్ల్యూఆర్‌ఎస్‌ జగ్గంపేట, తూర్పుగోదావరి

సాంగ్స్‌ సీనియర్స్‌ విభాగంలో ఎస్‌బీఎంఆర్‌ గవర్నమెంట్‌ హైస్కూల్‌, జగ్గయ్యచెరువు, పిఠాపురం, జెడ్పీహెచ్‌ఎస్‌ సోమేశ్వరం, శరణ్య హైస్కూల్‌ జి.వేమవరం వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. కన్సొలేషన్‌ బహుమతులు లయోల స్కూల్‌ కొత్తపేట, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్‌ నక్కపల్లి కై వసం చేసుకున్నాయి.

సైన్స్‌ ప్రయోగాలు సీనియర్స్‌ విభాగంలో వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పట్టా సంజయ్‌ వెంకట్‌, జెడ్పీహెచ్‌ఎస్‌ పగడాలపేట, తూరంగి, టి.పునీత్‌ సాయి, విద్యాంజలి స్కూల్‌ కాకినాడ, జి.దుర్గ భవాని జెడ్పీహెచ్‌ఎస్‌ కోటనందూరు, కన్సొలేషన్స్‌ సీహెచ్‌ జోసెఫ్‌ జెడ్పీహెచ్‌ఎస్‌ వాకతిప్ప, ఆర్‌.అశ్వనాథ్‌, శ్రీ వివేకానంద హైస్కూల్‌ చొల్లంగిపేట.

సైన్స్‌ ప్రయోగాలు జూనియర్స్‌ విభాగంలో వరసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కె.రాజా సందీప్‌, ఎల్‌పీటీహెచ్‌ఎస్‌ సూర్యారావుపేట, డి.సత్యనారాయణ జెడ్పీహెచ్‌ఎస్‌ వాకతిప్ప, యు.కొత్తపల్లి, ఆర్‌.జాస్మిన్‌ జయ మహాలక్ష్మి మిలీనియమ్‌ స్కూల్‌, రైల్వేస్టేషన్‌ రోడ్‌, కాకినాడ కై వసం చేసుకున్నారు. కన్సొలేషన్‌ విభాగంలో చింతా యశ్విన్‌ జయకర్‌, ఆరోమాస్‌ బీబీ యూపీఎస్‌, దేవాలయంవీధి కాకినాడ, ఓటుగంటి వినీల శ్రీగౌతమి యూపీఎస్‌, చేబ్రోలు కైవసం చేసుకున్నారు.

క్లాసికల్‌ డాన్స్‌ జూనియర్‌ విభాగంలో యోగానంద్‌ హైస్కూల్‌ కాకినాడ, లయోలా హైస్కూల్‌ తుని, వీవీఎస్‌ హైస్కూల్‌ కొత్తపల్లి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కై వసం చేసుకున్నారు. దుర్గాప్రసాద్‌ స్కూల్‌ సామర్లకోట, శ్రీప్రవీణ యూపీఎస్‌ రామేశ్వరం కన్సొలేషన్‌ బహుమతులు గెలుచుకున్నారు.

క్లాసికల్‌ డాన్స్‌ సీనియర్స్‌ విభాగంలో శరణ్య హైస్కూల్‌ వేమవరం, గ్రీన్‌ఫీల్డ్‌ స్కూల్‌ వాకాడ, జెడ్పీహెచ్‌ఎస్‌ పండూరు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కై వసం చేసుకున్నారు. కన్సొలేషన్‌ బహుమతులను విద్యాంజలి స్కూల్‌ కాకినాడ, గాయత్రి స్కూల్‌, పెదపూడి గెలుచుకున్నారు.

క్లాసికల్‌ డాన్స్‌ సబ్‌ జూనియర్స్‌ విభాగంలో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను భాష్యం స్కూల్‌ పీఎస్‌ రామచంద్రపురం, అశ్రమం స్కూల్‌ ఎంఎస్‌ గైగోలుపాడు, వీవీఎస్‌ పీఎస్‌ కొత్తపల్లి కైవసం చేసుకున్నారు. కాకినాడ ఎంఎస్‌ వలసపాకల, ఎంపీపీఎస్‌ వాకాడ కన్సొలేషన్‌ బహుమతులు కైవసం చేసుకున్నారు.

కన్నబాబును కలిసిన ముద్రగడ



వైద్యనగర్‌ నివాసంలో కన్నబాబుతో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, గిరిబాబు తదితరులు

కాకినాడ రూరల్‌: వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబును కాకినాడ వైద్యనగర్‌లోని ఆయన నివాసంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, కుమారుడు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ కో ఆర్డినేటరు గిరిబాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముద్రగడకు కన్నబాబు సాదర స్వాగతం పలికారు. కొద్ది సేపు ఇరువురు నేతలు ముచ్చటించుకున్నారు. తన కుమారుడు గిరిబాబు ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లా పార్టీ అధ్యక్షుడు కన్నబాబును మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. కార్యక్రమంలో కురసాల సత్యనారాయణ, చింతా ఈశ్వరరావు, గోపుశెట్టి బాబ్జీ, పెంటకోట నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షాను బర్తరఫ్‌ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

కాకినాడ సిటీ: డాక్టర్‌ బీఆర్‌ అంబేద్కర్‌ పట్ల అనుచితంగా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను బర్తరఫ్‌ చేయాలని డిమాండ్‌ చేస్తూ ఈనెల 30న వామపక్షాల దేశవ్యాప్త నిరసనలో భాగంగా కాకినాడ జిల్లా కలెక్టరేట్‌ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్టు వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం కాకినాడ సుందరయ్యభవన్‌లో సీపీఐ (ఎంఎల్‌) న్యూడెమోక్రసీ నాయకులు ఎం.దుర్గాప్రసాద్‌ అధ్యక్షతన జిల్లా వామపక్షాల సమావేశంలో పలువురు వామపక్ష పార్టీల నాయకులు సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, ఆంధ్రప్రదేశ్‌ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వల్లూరి రాజుబాబు తదితరులు మాట్లాడుతూ పార్లమెంటులో అంబేద్కర్‌ పట్ల అమిత్‌షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈనెల 30వ తేదీ సోమవారం జిల్లా కేంద్రం, డివిజన్‌ కేంద్రాలు, మండల కేంద్రాల్లో వామపక్షాలు నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో అంబేద్కర్‌ అభిమానులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని కోరుతున్నామన్నారు. జిల్లా కలెక్టర్‌ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిరసన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో వామపక్షాల నాయకులు కొల్లి రవి, కర్నాకుల రామలింగేశ్వరరావు, దువ్వా శేషుబాబ్జీ, ఎం.రాజశేఖర్‌, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎంసీలకు శిక్షణ తరగతులు

బాలాజీచెరువు: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల యాజమాన్య కమిటీ చైర్మన్‌, వైస్‌చైర్మన్‌, సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సమగ్రశిక్ష కో–ఆర్డినేటర్‌ పి.వేణుగోపాల్‌ శనివారం తెలిపారు. సమగ్రశిక్ష కార్యాలయంలో గల తన చాంబర్‌లో సమగ్ర శిక్ష అధికారులతో సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. జిల్లా స్థాయిలో డిసెంబర్‌ 30న ఏపీఎస్‌పీజెడ్‌పీ పాఠశాలలో, మండల స్థాయిలో 31వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ, పాఠశాల స్థాయిలో జనవరి 3వ తేదీ నుంచి ఆరో తేదీ మధ్య నిర్వహించాలని సూచించారు. సమావేశ వివరాలు సంబంధిత అధికారులు అప్‌లోడ్‌ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఏంఓ చామంతి నాగేశ్వరరావు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

చేనేత, హస్తకళా ప్రదర్శన పరిశీలన



చేనేత వస్త్రాలు,హస్తకళా వస్తువుల ప్రదర్శనను పరిశీలిస్తున్న జేసీ రాహుల్‌ మీనా తదితరులు

కాకినాడ సిటీ: జిల్లా పరిపాలనా యంత్రాంగం, నాబార్డు, సెర్ప్‌ సంయుక్తంగా కాకినాడ ప్రభుత్వ ఐటీఐ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్వయం సహాయక సంఘాల మహిళలు రూపొందించిన చేనేత వస్త్రాలు, హస్తకళా వస్తువుల ప్రదర్శనను శనివారం సాయంత్రం ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జేసీ రాహుల్‌ మీనా సందర్శించి పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ఏర్పాటు చేసిన వంద స్టాళ్ల వివరాలను జేసీ అడిగి తెలుసుకున్నారు.

మెప్మా మార్కెట్‌ ప్రారంభం

మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయాలకు సంబంధించి ప్రతి నెలా ఏర్పాటు చేసే మెప్మా అర్బన్‌ మార్కెట్‌ను నగరంలో శనివారం ప్రారంభించారు. కాకినాడలోని రిజర్వ్‌ పోలీస్‌ లైన్‌ సమీపంలోని ఉన్న ఓల్డ్‌ మీ సేవ కేంద్రంలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. నగరంలోని పలు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన పలు ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు. టీపీఆర్వో కె.శైలజ, మెప్మా సిటీ మిషన్‌ మేనేజర్‌ డి.వెంకటరాజు దీనిని పరిశీలించారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి



వాకాడలో ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది

కరప: రైతుల భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండల సర్వేయర్‌ ఎస్‌.రూపావతి కోరారు. మండలం చినమామిడాడ, వాకాడ గ్రామాల్లో శనివారం జరిగిన రెవెన్యూ సదస్సులలో ఆమె మాట్లాడారు. భూ విస్తీర్ణంలో వ్యత్యాసాలు ఉన్నా, సబ్‌ డివిజన్‌, మ్యుటేషన్‌, పాస్‌ పుస్తకాల్లో తప్పులున్నా రైతులు దరఖాస్తు చేసుకుంటే, రీసర్వే ద్వారా పరిష్కరిస్తామన్నారు. ఆయా గ్రామాల్లో ముందుగా రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది రెవెన్యూ సదస్సులపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. రీసర్వే డిప్యూటీ తహసీల్దార్‌ డి.దుర్గాప్రసాద్‌, వీఆర్వోలు వాసంశెట్టి శ్రీనివాస్‌, వి.రాజు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ హాజరు కావాలి

కాకినాడ రూరల్‌: సర్పరవం గ్రామంలోని రెవెన్యూ సదస్సులో జనసేన నాయకులు గ్రామస్తులతో కలిసి నిరసనకు దిగారు. రెవెన్యూ సదస్సుకు షెడ్యూల్‌లో రెండో బృందం తరపున డిప్యూటీ తహసీల్దార్‌ కల్యాణ్‌ హాజరు కాగా తహసీల్దార్‌ హాజరు కాలేదని జనసేన నేతలు పుల్ల శ్రీరాములు, పుల్ల శ్రీను తదితరులు నిరసనకు దిగారు. కొందరు గ్రామస్తులు ఇళ్ల పట్టాలను తీసుకువచ్చి స్థలాలు చూపాలని ఆందోళన చేశారు. రెండు రోజులు క్రితం వాయిదా పడిన రెవెన్యూ సదస్సును మరోసారి నిర్వహించిన అధికారులకు నిరసనలు ఎదురుకావడంతో షెడ్యూల్‌ ప్రకారం ఒంటి గంట వరకు ఉండకుండా గంట ముందే వెళ్లిపోయారు. దీనిపై తహసీల్దార్‌ కుమారి స్పందిస్తూ షెడ్యూల్‌ ప్రకారం తాము సదస్సులో పాల్గొంటున్నామన్నారు.

ఆభరణాల రికవరీ

కాకినాడ క్రైం: కాకినాడ పరిసర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి బంగారు, వెండి ఆభరణాలను రికవరీ చేశారు. ఈ మేరకు, కాకినాడ వన్‌ టౌన్‌ పోలీసులు శనివారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. కాకినాడ పర్లోవపేట రాజీవ్‌ గృహకల్పలో నివశిస్తున్న 20 ఏళ్ల సుంకర తేజ దురలవాట్లకు బానిసై దొంగతనాలనే వృత్తిగా ఎంచుకున్నాడు. ఏడాది కాలంలో ఇళ్ల తాళాలు కిటికీలు, చెప్పుల స్టాండుల్లో పెట్టే కుటుంబాలే లక్ష్యంగా దొంగతనాలకు పథక రచన చేసేవాడు. అతడిపై కాకినాడ 1 టౌన్‌, ఇంద్రపాలెం, కాకినాడ త్రీ టౌన్‌, సర్పవరం పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ప్రత్యేక నిఘాతో తేజను శనివారం ఉదయం 10.30కి ఎస్సార్‌ఎంటీ పార్సిల్‌ ఆఫీస్‌ సమీపంలో అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. నిందితుడి నుంచి 129 గ్రాముల బంగారం, 566 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.1.5 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ సీసీఎస్‌ ఇన్‌స్పెక్టర్‌ కృష్ణ, వన్‌ టౌన్‌ సీఐ నాగదుర్గారావు తెలిపారు.

డైరీల ఆవిష్కరణ

కాకినాడ సిటీ: ఆంధ్రప్రదేశ్‌ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులు నిర్వహించుకుంటున్న కోఆపరేటివ్‌ సొసైటీ ఇచ్చిన డైరీలను శనివారం డిపో మేనేజర్‌ మనోహర్‌ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్‌ డెలిగేట్స్‌, యూనియన్‌ నాయకులు, అసిస్టెంట్‌ మేనేజర్‌ టి.బాలకృష్ణ, సీహెచ్‌ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలు మాకూ కేటాయించాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం సభ్యులు

బోట్‌క్లబ్‌: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గీత కులాలకు, గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయిస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం డిమాండ్‌ చేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు, మద్యం దుకాణాలు కేటాయించి మూడు నెలలైనా ఇప్పటి వరకు కేటాయింపులపై పాలసీ రూపొందించకపోవడంపై ఆ సంఘ నేతలు అసహనం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక రామారావు పేటలో ఉన్న కేంద్ర శెట్టిబలిజ కమ్యూనిటీ హాలులో శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మద్యం దుకాణాలను గీత కులాల వారికి 10 శాతం కేటాయించాలని కోరుతూ ఒక కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కర్రి గోపాలకృష్ణ మాట్లాడుతూ వచ్చే సంక్రాంతిలోపు 10 శాతం మద్యం దుకాణాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి తమకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో శెట్టిబలిజ జన జాగృతి సేవా సంఘం నాయకులు రాయుడు సుధాకర్‌, దొడ్డి వీరేంద్ర, రాయుడు దుర్గ, కాలా సత్తిబాబు, రాయుడు సత్యనారాయణ, శాంతి, కొండా వినాయక్‌, చింతాకుల శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

బకాయిదారులపై చర్యలు చేపట్టండి



వసూళ్లపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న కమిషనర్‌ భావన

- కమిషనర్‌ భావన
- నోటీసులతో సరిపెట్టవద్దని అధికారులకు ఆదేశం



షాపులను సీజ్‌ చేస్తున్న మున్సిపల్‌ అధికారులు

కాకినాడ సిటీ: రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్‌ భావన అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ అధికారులతో నగరంలో పన్నుల వసూళ్లపై నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. నగరపాలక సంస్థకు వివిధ రూపాల్లో చెల్లించాల్సిన పన్ను బకాయిదారులపై తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. ఎంతమేరకు పన్నులు వసూలయ్యాయని అడిగి తెలుసుకున్నారు. ఆస్తి, నీటి పన్ను బకాయిలు, మున్సిపల్‌ షాపింగ్‌ కాంప్లెక్స్‌ల్లో అద్దె దుకాణాల నుంచి రావాల్సిన బకాయిలపై దృష్టి సారించాలని, బకాయిదారులకు నోటీసులు ఇవ్వడమే కాదని, మొండి బకాయిదారులపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇంటి పన్నుకు సంబంధించి 11 వేల రెసిడెన్షియల్‌ హౌసెస్‌, ఆరు వేల నాన్‌ రెసిడెన్షియల్‌ హౌసెస్‌కు సంబంధించిన ఇంటి పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని ఆదేశించారు. నీటి పన్ను చెల్లించని వారి ఇంటి కుళాయి కనెక్షన్లను కట్‌ చేయాలని సూచించారు. మున్సిపల్‌ షాపింగ్‌ కాంప్లెక్స్‌ దుకాణాల్లో అద్దె చెల్లించని షాపులను సీజ్‌ చేయాలని, రికవరీకి సంబంధించి కేసులు ఫైల్‌ చేయాలని కమిషనర్‌ భావన అధికారులను ఆదేశించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డు అడ్మిన్‌ కార్యదర్శులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. ప్రతి వారం ఈ విషయంపై సమీక్షిస్తానని, పురోగతి చూపాలని కమిషనర్‌ భావన తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్‌ కె.మనోహర్‌ రెవెన్యూ అధికారి శిరీష్‌ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాలు సీజ్‌

నగరపాలక సంస్థ పరిధిలో పన్నుల మొండి బకాయిదారులపై నగరపాలక అధికారులు శనివారం చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఆస్తి, ఇంటి పన్ను బకాయిదారులకు నోటీసులు కూడా అందజేశారు. వాటికి కూడా స్పందించని వారిపై చర్యలు చేపడుతున్నారు. ఇంటి కుళాయి కనెక్షన్లు తొలగింపుతో పాటు మున్సిపల్‌ షాపింగ్‌ కాంప్లెక్స్‌లోని షాపులకు అద్దె చెల్లించని వాటిని సీజ్‌ చేస్తున్నారు.

బాల్య వివాహాల నివారణకు సమష్టి కృషి



కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీఓ లక్ష్మి

కరప: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం, వాటిని అరికట్టేందుకు గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, వివిధ అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఐసీడీఎస్‌ సీడీపీఓ వై.లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్‌ సమావేశ మందిరంలో శనివారం కిశోర వికాసంపై ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, వీఆర్వోలు, గ్రామ కార్యదర్శులు, మహిళా పోలీసులకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణలో ఆమె మాట్లాడారు. తల్లిదండ్రులు ఆడపిల్లల పట్ల వివక్షత చూపకుండా ఎవరిపైనా ఆధారపడకుండా జీవించేలా వాళ్లను చదివించాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా కలసికట్టుగా పనిచేద్దామన్నారు. జిల్లా చైల్డ్‌ కో ఆర్డినేటర్‌ బి.శ్రీనివాస్‌, పీఓఐసీ కె.శ్రీనివాస్‌, సోషల్‌వర్కర్‌ ఎస్‌.చిన్నబాబు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పరిశుభ్రత, సంపూర్ణ ఆహారం, లైంగిక వేధింపులు, లింగ వివక్ష, మానవ అక్రమ రవాణా, బాల్యవివాహాల నివారణ చట్టం తదితర అంశాలను వివరించి, అవగాహన కల్పించారు. ఈఓ పీఆర్డీ ఎస్వీ శ్రీనివాసరావు, ఎంఈఓ పి.సత్యనారాయణ, సీహెచ్‌ఎస్‌ వీవీవీ రమణమూర్తి, ఐసీడీఎస్‌ సూపర్‌వైజర్లు కె.విజయలక్ష్మి, కె.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.